

## సిడ్నీ బీచ్‌లో ఉగ్రదాడి

ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో విషాదకర ఘటన

ఇద్దరు సాయుధ దుండగులు బీభత్సం సృష్టించారు

బీచ్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు

వందల మంది పర్యాటకులు పరుగులు తీశారు 04

15-12-2025

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ సంపుటి:3 సంచిక: 345

# పల్లెల్లో కాంగ్రెస్ జయభేరి

తెలంగాణ రెండో దశ సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి

కాంగ్రెస్ అధిక స్థానాల్లో విజయకేతనం ఎగరవేసింది

ఈ విడతలో మొత్తం 85.76 శాతం పోలింగ్ నమోదైంది

యాదాద్రి భువనగిరి జిల్లాలో 92 శాతం పోలింగ్ నమోదైంది

సిరిసిల్ల, సిద్దిపేటలో బీఆర్ఎస్‌కు అత్యధిక స్థానాలు

శ్రీరాంనగర్ సర్పంచ్ ఎన్నికల్లో మామపై కోడలు గెలిచింది

ఈ ఘటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది



**తెలంగాణ పల్లె పోరు రెండో దశలోనూ కాంగ్రెస్ జోరు కొనసాగుతోంది. అధిక స్థానాల్లో విజయకేతనం ఎగరవేస్తూ దూసుకెళుతోంది. ఆదివారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశ ఫలితాలు వెలువడుతున్నాయి.**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తొలి దశ మాదిరిగా, రెండో దశలో కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఫలితాలు వెలువడుతున్నాయి. హస్తం పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక సర్పంచ్ స్థానాల్లో దూసుకుపోతున్నారు. 4,332 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగగా, ఆదివారం (డిసెంబర్ 14) సాయంత్రం 5 గంటల సమయానికి 943 పంచాయతీల్లో కౌంటింగ్ పూర్తయ్యింది. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ మద్దతిచ్చిన అభ్యర్థులు అత్యధికంగా 543 చోట్ల గెలిచారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 174 మంది, బీజేపీ బలపరిచిన అభ్యర్థులు 51 స్థానాల్లో, ఇతరులు 175 స్థానాల్లో సర్పంచ్‌లు విజయం సాధించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు దూసుకెళుతున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఏర్పడిన సానుకూల దృక్పథం పంచాయతీ ఎన్నికల్లో నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు గ్రామీణ ఓటర్లను బలంగా ఆకర్షించాయని చెబుతున్నారు. అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు ఉన్న ఆశలు కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి దోహదపడ్డాయని అంటున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పోటీ ఇస్తున్నామని చెబుతున్న, విపక్ష బీఆఎస్ పార్టీ రెండో దశలోనూ రెండో స్థానానికే పరిమితమైంది. ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కొన్ని చోట్ల మాత్రమే విజయాలు సాధిస్తున్నారు. బీఆర్ఎస్‌కు స్థానిక స్థాయిలో బలమైన కేడర్ ఉన్నప్పటికీ, రాష్ట్ర స్థాయిలో అధికారం కోల్పోవడం, కొన్ని ప్రాంతాల్లో స్థానిక నాయకత్వ లోపం వంటివి ఆ పార్టీని దెబ్బ తీస్తున్నాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. తొలి దశలో వెల్లడైన ఫలితాల ప్రభావం కూడా రెండో దశ ఓటింగ్‌పై పడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెండో దశలోనూ మిగతా 3లో..



సత్యమనే నినాదం.. కేంద్ర సర్కారును

## గద్దెదించుతాం

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఓట్ చోర్ గద్దీ ఛోడ్ మెగా ర్యాలీ

కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ పాల్గొన్నారు

ఓట్ చోరీతోనే బీజేపీ ఎన్నికల్లో గెలుస్తుందని తెలిపారు

హింస ఆయుధాలుగా మోదీని, అమిత్‌షాను ఓడిస్తాము

అంతిమ విజయం మాత్రం సత్యానిదేనని అన్నారు


ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్

ప్రతి మతం సత్యమే ప్రధానమని చెబుతుందన్నారు

రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని సీఎం రేవంత్ కోరారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హింస ఆయుధాలుగా మోదీని, అమిత్‌షాను ఓడిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. సత్యం గెలవడానికి సమయం పట్టవచ్చు కానీ, అంతిమ విజయం మాత్రం సత్యానిదేనని అన్నారు. సత్యాహింసలతో తాము పనిచేస్తామని చెప్పారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆదివారం నాడు నిర్వహించిన 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్' మెగా ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ఈసీ అనేది దేశానికే ఈసీ అని, మోదీకి పరిమితం కాదని, ఆ విషయం ఈసీ గుర్తించాలని అన్నారు.

మిగతా 2లో..



పాలకుర్తి కాంగ్రెస్..

## రెబల్స్ హవా

టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురైంది

ఐదు గ్రామాల్లో ఆమె బలపర్చిన అభ్యర్థులు ఓడిపోయారు

కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థులు అవలీలగా గెలిచారు

పార్టీ కోసం కష్టపడిన వారిని కాకుండా సొంత అభ్యర్థుల ఎంపికే కారణం

నియోజకవర్గంలో తనకు తిరుగులేదని చెప్పుకొచ్చారామె

ఈ పరిణామాలు నియోజకవర్గంలో ఇబ్బందికరంగా మారాయి

సొంత గ్రామంలో కూడా ఘోర పరాజయం





**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు దీటుగా రెబల్స్, బిఆర్ఎస్ మద్దతుదారులు గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాశంగా మారింది. గడిచిన రెండేళ్లలో అత్తా కోడళ్ళ పొలిటికల్ గేమ్ను అర్థం చేసుకున్న జనాలు, ఆ ఇద్దరిని తిరస్కరిస్తూ, సందర్భంగా దొరికిన ప్రతిసారి ఎదురు తిరుగుతూనే ఉన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో జరిగిన పార్టీ, రాజకీయ సంఘర్షణలు అందుకు నిదర్శనంగా నిలుస్తాయి. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓవైపు మెజారిటీ స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంటే... మిగతా 3లో..

## కేసీఆర్ హరీష్‌తో జాగ్రత్త!

- మాజీ మంత్రి హరీష్ రావు మహేశ్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు
- కేసీఆర్ చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు
- హరీష్ రావు ఏ క్షణంలోనైనా వెన్నుపోటు పొడిచే ప్రమాదం ఉంది
- హరీష్ రావుపై సీఎం కావాలని ఎప్పటి నుంచో ఆశ ఉంది
- బీఆర్ఎస్‌కు భవిష్యత్తు ఉంటే కవిత ఎందుకు బయటకు వస్తుంది
- తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాలేదు

02

హైదరాబాద్‌ను పట్టించుకోకుంటే

## తాటతీస్తాం

- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియా సమావేశం
- కేసీఆర్ కట్టించిన డబల్ బెడ్ రూంలను పంపిణీ చెయ్యడం లేదు
- హైదరాబాద్ రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నాయి
- హైదరాబాద్ తెలంగాణకు గుండెకాయ లాంటిది
- మహానగరంలో ప్రజలకు కావలసిన అన్ని వసతులు కల్పించాలి
- ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే ప్రయత్నం జరుగుతోంది

02



## ప్రజల జీవితాలతో కాంగ్రెస్ పుట్‌బాల్

- రాహుల్ గాంధీపై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు
- ప్రజల కష్టాలకు రాహుల్ గాంధీ గడియారం పనిచేయదు
- ఫోటో షూట్‌స్‌కే టిక్‌టిక్ మంటుందని ఆరోపించారు
- కాంగ్రెస్ పాలనలో పేదల ఇళ్లు కూల్చివేయడం దుర్మార్గం
- ఆరు గ్యారంటీలు, 420 హామీలు కాగితాలకే పరిమతమ్మాయి
- అఖిలేష్ యాదవ్ పర్యటనపై కూడా మండిపడ్డారు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వెంటనే వస్తానని చెప్పిన రాహుల్ గాంధీ, ఆ నిమిషం మాత్రం లగ్జరీ టైమ్ జోన్‌లో నడుస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలకు రాహుల్ గాంధీ గడియారం పనిచేయదని, అది కేవలం వీఐపీ కార్యక్రమాలు, ఫోటో షూట్‌స్‌కే మిగతా 2లో..



## 'కారు' గేర్ మార్చిన కేసీఆర్

ఈనెల 19న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం

పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్

కృష్ణా, గోదావరి నదీ జలాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై చర్చ

సాగునీటి హక్కుల విషయంలో బీఆర్ఎస్ వైఖరి ఎలా ఉంటుంది

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది

నీటి హక్కులపై ఉదాసీనంగా వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ విమర్శలు

పోలవరం- నల్లమల సాగర్ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం లేఖ రాసింది

02

# 'కారు' గేర్ మార్చిన కేసీఆర్

- ఈనెల 19న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం
- పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్
- కృష్ణా, గోదావరి నదీ జలాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై చర్చ
- సాగునీటి హక్కుల విషయంలో బీఆర్ఎస్ వైఖరి ఎలా ఉంటుంది
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది
- నీటి హక్కులపై ఉదాసీనంగా వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ విమర్శలు
- పోలవరం- నల్లమల సాగర్ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం లేఖ రాసింది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు కీలక సమావేశంలో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 19న (శనివారం) బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్రస్థాయి కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో గులాబీ బాస్ పాల్గొనే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన ఆరోజు మధ్యాహ్నం 2 గంటలకు నుంచి ఈ సమావేశం జరగనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో కొంత కాలం తర్వాత ఇలాంటి పార్టీ సమావేశాల్లో కేసీఆర్ పాల్గొనబోతున్నారు.

భారత్ రాష్ట్ర సమితి లెజిస్లేచర్ పార్టీ (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశంలో పలు అంశాలపై కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అందులో ముఖ్యంగా కృష్ణా, గోదావరి నదీ జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరి గురించి, పార్టీ సంస్థాగత నిర్ణయాలు, కార్యాచరణపై చర్చిస్తారు. అంతేకాకుండా రాబోయే ప్రజా ఉద్యమాలు, సాగునీటి హక్కుల విషయంలో బీఆర్ఎస్ వైఖరి ఏంటి, రాష్ట్రానికి అన్యాయం చేసేలా నిర్ణయాలు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే రైతుల నీటి హక్కులపై మరో ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధమైంది. ఈ నేపథ్యంలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ స్వయంగా బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ సమావేశం గురించి బీఆర్ఎస్ పార్టీ ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు.

కాగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ చేపట్టేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన తెలంగాణ.. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ పక్కన పెట్టాల్సివచ్చింది. ఇప్పుడు పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం తెర మీదకు తీసుకొచ్చింది. దీనిపై కూడా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ పేరును నల్లమల సాగర్ ప్రాజెక్ట్‌గా మార్చి ఏపీ ప్రభుత్వం మళ్లీ అదే పని చేస్తోందని మంత్రి కేంద్ర జలశక్తి శాఖకు లేఖ రాసిన విషయం తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ కొత్తగా చేపడుతున్న ప్రాజెక్టులపై తెలంగాణ.. కేంద్రానికి ఫిర్యాదు చేయాల్సి వస్తోంది. దీనికి తోడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నీటి హక్కులపై ఉదాసీనంగా వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. అందులో భాగంగా రైతుల నీటి హక్కులపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేవలం పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసి వదిలేస్తారా.. లేక కేసీఆ స్వయంగా రంగంలోకి దిగుతారా అనే విషయంపై క్లారిటీ లేదు. ఒకవేళ కేసీఆర్ స్వయంగా ఉద్యమంలోకి దిగితే మాత్రం.. కాంగ్రెస్ ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పోలవరం - నల్లమల సాగర్ (గోదావరి - పెన్నా) లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతరావుకు శనివారం ఒక లేఖ రాశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి సెంట్రల్ వాటర్ కమిషన్ నుంచి ఎలాంటి అనుమతులు మంజూరు చేయవద్దని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. గోదావరి జలాల వివాదాల ట్రిబ్యునల్ అవార్డుకు, అంతర్రాష్ట్ర ఒప్పందాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును తెరపైకి తెస్తోందని ఉత్తమ్ లేఖలో ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్టు కుడి కాలువ నుంచి నీటిని ఎత్తిపోసి, పల్నాడు జిల్లా బొల్లాపల్లి వద్ద ప్రతిపాదిత నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు తరలించి, అక్కడి నుంచి పెన్నా బేసిన్‌కు నీటిని మళ్లించేందుకు ఏపీ ప్రభుత్వం యోచిస్తోందని మంత్రి వివరించారు. గోదావరిలో మిగులు జలాలు లేనప్పుడు, ఇలా ఇతర బేసిన్‌లకు నీటిని తరలించడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులకే నీటి కొరత ఉందని, ఈ సమయంలో కొత్తగా లింక్ ప్రాజెక్టులు చేపట్టడం వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అనుమతి గానీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతి గానీ తీసుకోలేదని మంత్రి గుర్తుచేశారు. అందువల్ల ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను పరిశీలించవద్దని, ఎలాంటి సాంకేతిక, పర్యావరణ, ఆర్థిక అనుమతులు ఇవ్వకుండా సీడబ్ల్యూసీని ఆదేశించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి తన లేఖలో కేంద్రాన్ని కోరారు. తెలంగాణలో ధాన్యం సేకరణ, నిల్వ సామర్థ్యం మరియు పెండింగ్‌లో ఉన్న సబ్సిడీ బకాయిల విడుదలకు సంబంధించి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాశారు. గురువారం (డిసెంబర్ 12) రాసిన ఈ లేఖలో, ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 202526 కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ఏడు కీలక అంశాలను పరిష్కరించాలని ఆయన తెలిపారు.

## ప్రజల జీవితాలతో కాంగ్రెస్ ఫుట్‌బాల్

( మొదటిపేజీ తరువాయి )

టిక్‌టిక్ మంటుందని తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం ఎక్స్ (ట్విటర్) వేదికగా ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రజల బాధల కన్నా ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికే రాహుల్ గాంధీకి ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. 'మీరు ఫుట్‌బాల్ చూడటానికి వచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల జీవితాలతో ఆడుతున్న రాజకీయ ఫుట్‌బాల్ కనిపించడం లేదేమో' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదల ఇళ్లు కూల్చివేయడం, విద్యార్థులు ఆహార విషబాధతో ప్రాణాలు కోల్పోవడం, రైతులు, నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతుంటే నాయకత్వం మౌనంగా ఉందని బండి సంజయ్ విమర్శించారు. పెన్షన్లు ఇంకా చెల్లించకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడం, బహిరంగంగానే కమిషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పగటిపూటే హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడంలేదని, ఆలయాల కూల్చివేతలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆయన విమర్శించారు. 'ప్రజలు బాధల్లో ఉన్నప్పుడు గైర్హాజరు. గందరగోళం ఉన్నప్పుడు సెలవుల్లో. కానీ స్పాట్‌లైట్ ఉన్నప్పుడు మాత్రం పూర్తిగా హాజరవుతారు అంటూ రాహుల్ గాంధీపై బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వస్తానని రాహుల్ హామీ ఇచ్చిన వీడియో పోస్ట్ చేశారు



అంతేకాకుండా ఇటీవల సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ తెలంగాణలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అఖిలేష్ యాదవ్.. ఆ తర్వాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. దీనిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వీరి సమావేశాలను మ్యాథ్స్ ఫార్ములాను ఉదహరిస్తూ. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెర వెనుక బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకటే అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికి మరొకరు.. బీ టీమ్‌గా పనిచేస్తున్నాయని బండి సంజయ్ ట్వీట్ చేశారు. రాహుల్ గాంధీ బహిరంగంగా ప్రత్యర్థి అని చెప్పినా.. ఢిల్లీలో అదే వ్యవస్థలో భాగమైన వారితో చేతులు కలుపుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్‌లతో అఖిలేష్ యాదవ్ భేటీల నేపథ్యంలో.. ఆదివారం ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఏ అనేది.. బీకి దగ్గరగా.., బీ అనేది సీకి దగ్గరగా ఉంటే.. ఏ,సీ లు ఎక్కడ ఉంటాయో తెలుసుకోవడానికి సమీకరణాలు అవసరం లేదని ఉదాహరణగా చూపిస్తూ ట్వీట్ చేశారు.

ఈ ఉదాహరణతో ఎవరు ఎవరి బీ టీమ్‌గా పనిచేస్తున్నారో అందరికీ తెలుసని పరోక్షంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను పార్టీలపై బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. వ్యవస్థను వ్యతిరేకిస్తున్నాను అని చెప్పుకునే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. అదే వ్యవస్థలో భాగమైన వారితో.. మరీ ముఖ్యంగా ఢిల్లీలో తరచుగా చేతులు కలుపుతూనే ఉన్నారని బండి సంజయ్ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బహిరంగ ప్రసంగాల్లో బీఆర్ఎస్‌ను తమ ప్రత్యర్థిగా చూపిస్తున్నప్పటికీ.. తెర వెనుక, మూసిన గదుల్లో మాత్రం ఇద్దరూ ఒకటేనని ఎద్దేవా చేశారు.

# కేసీఆర్ హరీష్‌తో జాగ్రత్త!

- మాజీ మంత్రి హరీష్ రావు మహేశ్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు
- కేసీఆర్ చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు
- హరీష్ రావు ఏ క్షణంలోనైనా వెన్నుపోటు పొడిచే ప్రమాదం ఉంది
- హరీష్ రావుపై సీఎం కావాలని ఎప్పటి నుంచో ఆశ ఉంది
- బీఆర్ఎస్‌కు భవిష్యత్తు ఉంటే కవిత ఎందుకు బయటకు వస్తుంది
- తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాలేదు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మాజీ మంత్రి హరీశ్‌రావు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చాలా జాగ్రత్తగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావు ఏ క్షణంలోనైనా కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచే ప్రమాదం ఉందని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి కావాలనే ఆశ ఎవరికైనా ఉంటుందని హరీష్‌ను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం ఢిల్లీ పర్యటనలో ఉన్న మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు ఉంటే కవిత ఎందుకు బయటకు వస్తారని ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకున్న డబ్బుతో సోషల్ మీడియాను మ్యానేజ్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాలేదని, వారు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, పార్టీ వ్యవహారాలపైనా మహేశ్ గౌడ్ స్పందించారు. కేబినెట్ ప్రక్షాళనపై కసరత్తు జరుగుతోందని, తుది నిర్ణయం అధిష్ఠానానిదేనని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవిపై ఆసక్తి లేదని, టీపీసీసీ అధ్యక్షుడిగానే ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ అభివృద్ధిపై స్పష్టమైన విజన్ ఉందని, హైదరాబాద్‌ను ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాబోయే ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ సునాయాసంగా గెలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

రాష్ట్ర కేబినెట్ ప్రక్షాళన అంశంపై స్పందించిన మహేష్‌కుమార్ గౌడ్, ప్రస్తుతం ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే ఈ విషయంలో అధిష్ఠానం నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా, పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికే ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. ఈసారి బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. సామాజిక సమతుల్యతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా నియామకాలు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అన్ని రాజకీయ పదవులను ఒక నెలలోపు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. తాను రాష్ట్ర కేబినెట్‌లోకి వెళ్లబోతున్నానన్న ప్రచారాలపై స్పందించిన మహేష్‌కుమార్ గౌడ్, ఆ వార్తలను ఖండించారు. రాష్ట్ర మంత్రిగా అయ్యే ప్రసక్తే లేదని, తాను పూర్తిగా పార్టీ ప్రచారంపైనే దృష్టి పెడతానని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్ష పదవితో తాను ఎంతో సంతోషంగా ఉన్నానని, రాష్ట్ర మంత్రికి లేని ప్రాధాన్యత పీసీసీ అధ్యక్షుడికి ఉంటుందని వ్యాఖ్యానించారు. కేసీ వేణుగోపాల్ తనను సంప్రదించారని వెల్లడించారు. పార్టీ భవిష్యత్తు, ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై అప్పుడే చర్చ జరిగిందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై సీఎం పట్టుదలతో ఉన్నారని మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్‌తో ఎవరూ పోటీ పడలేని విధంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ ఏర్పాటు జరిగితే హైదరాబాద్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరని, త్వరలోనే హైదరాబాద్ ఇండియాలోనే బెస్ట్ సిటీగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలపై మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేవని అన్నారు. ముఖ్యంగా ఉచిత విద్యుత్ పథకం వల్ల గ్రామాల్లో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. సీఎం వద్ద స్పష్టమైన విజన్ ఉందని, అదే ప్రభుత్వానికి బలమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలు పట్ల ప్రజలు సంతృప్తితో ఉన్నారని తెలిపారు. ప్రజలు సంతృప్తిగా ఉండబట్టే తమ పార్టీ మద్దతుదారులకు పట్టం కట్టారని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నిదకల ఫలితాలు తమపై, ముఖ్యమంత్రిపై మరింత బరువు, బాధ్యత పెంచాయని, మరింత మెరుగైన పాలన అందించడానికి కృషి చేస్తామని అన్నారు.

# హైదరాబాద్‌ను పట్టించుకోకుంటే తాటతీస్తాం

- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియా సమావేశం
- కేసీఆర్ కట్టించిన డబల్ బెడ్ రూంలను పంపిణీ చెయ్యడం లేదు
- హైదరాబాద్ రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నాయి
- హైదరాబాద్ తెలంగాణకు గుండెకాయ లాంటిది
- మహానగరంలో ప్రజలకు కావలసిన అన్ని వసతులు కల్పించాలి
- ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే ప్రయత్నం జరుగుతోంది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హైదరాబాద్ నగరాన్ని సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదంటూ టార్గెట్ చేశారు. గత ఐదు రోజులుగా హైదరాబాద్లో జాగృతి జనం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కవిత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ తెలంగాణకు గుండెకాయ వంటిదని హైదరాబాద్ మహానగరంలో ప్రజలకు కావలసిన అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే ప్రయత్నం జరుగుతోందని కవిత ఆరోపించారు. హైదరాబాద్లో కోటికి పైగా ప్రజలు ఉన్నారని, గతంలో 7,500గా ఉన్న ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణ పథకం వచ్చిన తర్వాత 3500 కు తగ్గాయని కవిత పేర్కొన్నారు. దీంతో రవాణా కష్టమైందని చెప్పిన కవిత ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. సరైన రవాణా సౌకర్యాలు లేకపోతే హైదరాబాద్ విశ్వనగరం ఎలా అవుతుందో చెప్పాలని ప్రశ్నించారు. హైదరాబాద్లో వీధి కుక్కల బెడద, సిటిజన్ పోలీసింగ్ ఆవశ్యకత గురించి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోవడాన్ని, సీతాఫల్ మండి పాఠశాల వద్ద సాంఘిక కార్యకలాపాలు కొనసాగడాన్ని కవిత ప్రస్తావించారు. నగరంలోని అనేక సమస్యలను ఏకరువు పెట్టారు. అంబర్‌పేట, ముసరాంబాగ్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేయాలని, పాఠశాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కవిత డిమాండ్ చేశారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ కు తాగునీరు అందించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష ఇండ్లు కడతామని చెప్పి 60000 ఇళ్ళు మాత్రమే కట్టారన్నారు.

హైదరాబాద్ నగర పరిస్థితిపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ ఉద్యమానికి హృదయం హైదరాబాద్ సిటీయేనని గుర్తుచేసిన ఆమె, హైదరాబాద్ లేకుండా తెలంగాణ ఇవ్వాలన్న ప్రయత్నాలను తాము అప్పట్లో తీవ్రంగా వ్యతిరేకించి, హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సాధించుకున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారని, అంతటి నగరాన్ని పాలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు.

పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని కవిత విమర్శించారు. గతంలో హైదరాబాద్‌లో 7 వేలకుపైగా సిటీ బస్సులు తిరిగేవని, కానీ ఉచిత బస్సు పథకం అమలు చేసిన తర్వాత వాటి సంఖ్యను కేవలం 3,500కు తగ్గించారని అన్నారు. ఫలితంగా నగరంలో సరైన ప్రజా రవాణా సౌకర్యాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీ విద్యార్థులు, ఉద్యోగులు, వికలాంగులు రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టడాన్ని అడ్డుపెట్టుకుని, మొత్తం ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయాలనే ప్రయత్నం జరుగుతోందని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కవిత ఆరోపించారు. గతంలో సెట్విన్ సర్వీసులు ఉండేవని, అవి ఇప్పుడు పూర్తిగా కనుమరుగయ్యాయని గుర్తుచేశారు. వికలాంగులు ఆర్టీసీ సేవలను వినియోగించుకునే పరిస్థితి కూడా లేదని అన్నారు. హైదరాబాద్‌లో వీధి కుక్కల బెడద తీవ్రంగా పెరిగిందని, శానిటేషన్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని కవిత పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 1,21,997 మందికి పైగా కుక్క కాట్లకు గురయ్యారని గణాంకాలు చెబుతున్నాయని వెల్లడించారు. గత రెండు సంవత్సరాలుగా నగరంలో నేరాల రేటు పెరిగిపోయిందని, ముఖ్యంగా వృద్ధులు, ఒంటరిగా నివసించే వారిని లక్ష్యంగా చేసుకుని హత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో డ్రగ్స్ వినియోగం విపరీతంగా పెరిగిందని, డ్రగ్స్ తీసుకునే వారికి బాపు ఘాట్ అడ్డాగా మారిందని ఆమె ఆరోపించారు.

కుమ్మరిగూడలో కుమ్మరి కార్మికులకు మట్టి దొరకని పరిస్థితి ఉందని, చార్మినార్ ప్రాంతంలో మల్టీ లెవల్ పార్కింగ్ పనులు నిలిచిపోయాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సీతాఫల్మండిలో స్కూల్‌ను కూల్చి వదిలేయడం దారుణమని, అది ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగానే ఉన్నా పట్టించుకోవడం లేదని అన్నారు. జియాగూడా, అంబర్‌పేట్, గోషామహల్, చంద్రయాన్‌గుట్ట వంటి ప్రాంతాల్లో మౌలిక వసతులు అత్యంత దారుణంగా ఉన్నాయని ఆమె వివరించారు. హైదరాబాద్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.

# సత్యమనే నినాదం.. కేంద్ర సర్కారును గద్దెదించుతాం



( మొదటిపేజీ తరువాయి )

ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కలిసి పనిచేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల కమిషన్‌కు ఇమ్యూనిటీ కల్పిస్తూ ప్రధానమంత్రి మోదీ చట్టం తెచ్చారని, భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి, అవసరమైతే ఎన్నికల కమిషనర్లపై చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సత్యానికిఅసత్యానికి మధ్య పోరాటం జరుగుతోందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎంత చెబితే అంత అన్నట్టుగా ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తోందని తప్పుపట్టారు. తమకు ప్రజాస్వామిక సిద్ధాంతాలపై నమ్మకం ఉందని, తమ పోరాటానికి సమయం పట్టినా, అంతిమ విజయం సత్యానిదేనని చెప్పారు. సత్యం, అహింస ఆయుధాలుగా మోదీ, అమిత్‌షాను ఓడిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శాంతియుత, ప్రజాస్వామ పంథాలోనే పోరాటం సాగిస్తుందన్నారు.

ప్రపంచం సత్యం వైపు చూడదని, అధికారం వైపు చూస్తుందని, అధికారం ఉన్నవాడినే గౌరవిస్తుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చెబుతున్నారని రాహుల్ విమర్శించారు. ఇది మోహన్ భగవత్ ఆలోచన అని, ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ అని చెప్పారు. ఐడియాలజీ ఆఫ్ ఇండియా, ఐడియాలజీ ఆఫ్ హిందూయిజం తమ సిద్ధాంతమని అన్నారు. ప్రపంచంలోని ప్రతి మతం సత్యమే ప్రధానమని చెబుతుందన్నారు. సత్యానికే అర్థమే లేదని, అధికారమే కీలకమని మోహన్ భగవత్ అంటున్నారని విమర్శించారు. 'సత్యాన్ని ఆచరిస్తూ, సత్యానికి అంటిపెట్టుకుని ఉంటే నరేంద్ర మోదీని, అమిత్‌షాను, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని ఇండియా నుంచి తొలగించవచ్చని ఈ సభావేదిక నుంచి తెలియజేస్తున్నాను' అని రాహుల్ అన్నారు.

రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 240 సీట్లకు పరిమితం చేశారు : 'మహాత్మా గాంధీ, అంబేద్కర్ రాజ్యాంగ రచన టైంలో రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారని తెలిపారు. కానీ గాంధీ, అంబేద్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములవుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న నరేంద్ర మోదీ, అమిత్ షా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వారి భావజాలాన్ని అమలు చేసేందుకు 400 సీట్లు కావాలని కోరుకున్నారని, బీజేపీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్ గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీని 240 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ చేసే పోరాటంలో తెలంగాణ సిద్ధంగా ఉంది. అలా చేయబట్టే ఇవాళ రాజ్యాంగం రిజర్వేషన్లు ఉన్నాయని, అందుకే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నాడు పేదలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీల కోసం గాంధీ, అంబేద్కర్ నిలబడినట్లే, ఇప్పుడు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిలుస్తున్నారని కొనియాడారు. మనం వారికి అండగా నిలవాలని కోరారు. ఎస్ఐఆర్ పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారని, తర్వాత ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ రద్దు చేస్తారని ఆరోపించారు. ఆ తర్వాత మనకు ఉన్న హక్కులన్నీ గుంజుకుంటారని తెలిపారు. ఈ సమస్య ఎన్నికలదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, దేశ సమస్య అని, ఈ సమస్యకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు. దేశ ప్రజలంతా కలిసి రావాలని కోరుతున్నానని తెలిపారు.

"ఎస్ఐఆర్, ఓట్ల చోరీ పేరుతో దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, పేదల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ రోజు గాంధీజీ, అంబేద్కర్ వారి కోసం నిలబడ్డారు. ఇప్పుడు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఈ జాతి ప్రజల కోసం నిలబడి మోదీ , అమిత్‌షాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు . ఆ ఆర్ఎస్ఎస్, ఆ గోల్వాల్కర్ భావజాలన్ని ఓడించేందుకు రామ్‌లీలా మైదానంలో మనం ఇక్కడికి ఒకటిగా చేరాం. అక్కా, తమ్ముళ్లారా ఇది పోటీ కాదు. ఇది కాంగ్రెస్ సమస్య కాదు. ఈ సమస్య దేశానిది. దేశంలో పేదలది, దళితులది, ఆదివాసీ, మైనార్టీలది. ఈ సమస్య కోసం రాహుల్ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అందుకే రాహుల్‌కు మరింత బలాన్ని ఇచ్చి ఆయనకు అండగా నిలబడాలి. ఈ యుద్ధంలో రాహుల్‌గాంధీని దేశం గెలిపించాలి. లేకుంటే పేదల ఓటు హక్కును లాక్కుంటారు. ఆ తర్వాత ఆధార్‌కార్డ్ తొలగిస్తారు. రేషన్‌కార్డు తీసేస్తారు. భూములు, ఆస్తులను లాక్కుంటారు. ఆదివాసీలు సర్వం కోల్పోతారు. అందుకే మనమందరూ ఒక్కటై రాహుల్‌గారికి మద్దతుగా సైన్యంగా మారి మోదీకి వ్యతిరేకంగా పోరాడాలి. తెలంగాణ తరపున మేము ఇక్కడికి వచ్చాము. మీరు మాతో పోరాడేందుకు సిద్ధమా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.



# పాలకుర్తి కాంగ్రెస్.. రెబల్స్ హవా


- ఐదు గ్రామాల్లో ఆమె బలపర్చిన అభ్యర్థులు ఓడిపోయారు
- కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థులు అవలీలగా గెలిచారు
- పార్టీ కోసం కష్టపడిన వారిని కాకుండా సొంత అభ్యర్థుల ఎంపికే కారణం
- నియోజకవర్గంలో తనకు తిరుగులేదని చెప్పకొచ్చారామె
- ఈ పరిణామాలు నియోజకవర్గంలో ఇబ్బందికరంగా మారాయి
- సొంత గ్రామంలో కూడా ఘోర పరాజయం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు దీటుగా రెబల్స్, బిఆర్ఎస్ మద్దతుదారులు గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాశంగా మారింది. గడిచిన రెండేళ్లలో అత్తా కోడళ్ళ పొలిటికల్ గేమ్ను అర్థం చేసుకున్న జనాలు, ఆ ఇద్దరిని తిరస్కరిస్తూ, సందర్భంగా దొరికిన ప్రతిసారి ఎదురు తిరుగుతూనే ఉన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో జరిగిన పార్టీ, రాజకీయ సంఘర్షణలు అందుకు నిదర్శనంగా నిలుస్తాయి. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓవైపు మెజారిటీ స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంటే... ఇక్కడ మాత్రం సొంత పార్టీకి చెందిన తిరుగుబాటు అభ్యర్థులు గెలవడం ఇప్పుడు రాజకీయ వర్గాలు పలు అనుమానాలు తావిస్తుంది. ఇక నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయింది అంటూ ఇన్నాళ్లు టి పి సి సి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చెంపపెట్టు లాంటి సమాధానంతో ఆ పార్టీ మద్దతుదారులు గెలిచి గ్రామపంచాయతీలను సొంతం చేసుకున్నారు.

తొర్రూరు మండలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్కు మెజారిటీ సీట్లు దక్కినా, పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి స్వగ్రామం చెర్లపాలెంలోనే రెబెల్ అభ్యర్థి ధర్మారపు మహేందర్ 82 ఓట్ల మెజార్టీతో గెలవడం పెద్ద షాక్గా మారింది. పార్టీ అధికారిక అభ్యర్థిని పక్కన తోసి రెబెల్ విజయం స్థానికుల అసంతృప్తిని, ఎమ్మెల్యే పోకడ పాలిటీని బయట పెట్టింది. టీపీసీసీ ఉపాధ్యక్షురాలైన ఆమె స్వగ్రామంలోనే పార్టీ ఆదేశాలు పాటించకుండా తనకు నచ్చినవారిని బరిలో నిలబెట్టడమే తిరుగుబాటుకు కారణమని రాజకీయ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

అయితే సర్పంచ్గా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు మద్దతు ఇచ్చిన కిరణ్పై కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ధర్మారపు మహేందర్ గెలుపొందారు. 82 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. దీంతో యశస్విని రెడ్డి వ్యతిరేకులు సంబరాల్లో మునిగిపోయారు. వారు మాట్లాడుతూ... తాము సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను అనుగుణంగా పనిచేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తామని అన్నారు. తాము ఎమ్మెల్యేకు వ్యతిరేకం కాదని అన్నారు. తాము నిలిపిన అభ్యర్థి గెలుపు కోసం మాత్రమే న్యాయంగా పనిచేశామని చెప్పారు. అలాగే మడిపల్లి గ్రామంలో కూడా యశస్విని బలపరిచిన అభ్యర్థిపై రెబల్ అభ్యర్థి భారీ విజయం సాధించారు. ఇక, సోమారం గ్రామంలో రెబల్ అభ్యర్థి లింగమూర్తి 92 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ పరిణామాలు నియోజకవర్గంలో యశస్విని రెడ్డి వర్గానికి ఇబ్బందికరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక, తెలంగాణ రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో 4,333 గ్రామ పంచాయతీలో ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేశారు. 4,333 సర్పంచ్, 38,850 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్టుగా ఎన్నికల సంఘం తెలిపింది. అయితే 415 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి. అలాగే నోటిఫై చేసిన 38,350 వార్డులలో 8,307 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఐదు గ్రామ పంచాయతీలు, 108 వార్డులలో నామినేషన్లు దాఖలు కాలేదు. మరోవైపు వివిధ కారణాల వల్ల రెండు గ్రామ పంచాయతీలు, 18 వార్డులలో పోలింగ్ నిలిపివేయబడింది. ఫలితంగా ఈరోజు 3,911 గ్రామ పంచాయతీలు, 29,917 వార్డులలో ఎన్నికలు నిర్వహించారు. ఇక, రెండో విడతలో 3,911 సర్పంచ్ పదవుల కోసం మొత్తం 12,782 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, 29,917 వార్డు సభ్యుల స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు



సోమారం గ్రామంలో గెలుపు సంబరాలు





# పల్లెల్లో కాంగ్రెస్ జయభేరి

**( మొదటిపేజీ తరువాయి )**



బీజేపీ పరిస్థితి పేలవంగా తయారైంది. ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థి అరకొర పంచాయతీల్లో మాత్రమే గెలుస్తున్నారు. కొన్ని చోట్ల బలంగా పోటీ పడినప్పటికీ, కాంగ్రెస్‌బీఆర్ఎస్ మధ్య ప్రధాన పోటీ నెలకొనడంతో బీజేపీ ప్రతికూలతలు ఎదుర్కొంటోంది. గ్రామీణ స్థాయిలో కమలనాథులకు ఇంకా పూర్తిస్థాయిలో బలమైన కేడర్ లేకపోవడం ఫలితాలపై ప్రభావం చూపింది. అయినప్పటికీ, తమ స్థాయికి తగిన విజయాలు సాధిస్తున్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కాగా, కాంగ్రెస్ నాయకులు పంచాయతీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. స్థానిక నేతలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి, గ్రామంలో వ్యూహాత్మకంగా బలమైన అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం ఆ పార్టీకి కలిసొచ్చింది. పైగా అధికారంలో కూడా ఉండటంతో అభివృద్ధికి నిధులు వస్తాయనే భావన ఆ పార్టీ విజయానికి మరో కారణమవుతోంది. జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని శ్రీరాంనగర్ గ్రామ పంచాయితీ ఎన్నికల ఫలితాలు ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హాట్ టాపిక్గా మారాయి. ఒకే కుటుంబానికి చెందిన మామ, కోడలు తలపడటం.. అందులోనూ కేవలం 14 ఓట్ల స్వల్ప తేడాతో కోడలు విజయం సాధించడం స్థానికంగా పెను సంచలనం సృష్టించింది. శ్రీరాంనగర్ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుగా మామ సత్యనారాయణ బరిలోకి దిగగా.. ఆయనపై బీజేపీ తరపున కోడలు రాధిక పోటీ చేశారు. కుటుంబ సభ్యులే ప్రత్యర్థులుగా మారడంతో ఈ ఎన్నికపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పోలింగ్ రోజున గ్రామస్థులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో, రాధిక తన మామపై కేవలం 14 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. రాధిక విజయం ఖరారు కావడంతో ఆమె మద్దతుదారులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకుంటూ కోలాహలం సృష్టించారు. యువత, మహిళలు రాధికకు ఘనస్వాగతం పలికారు. ఈ గెలుపు కేవలం వ్యక్తిగతమైనది కాదని, మార్పును కోరుకున్న గ్రామ ప్రజల విజయమని ఆమె అభిమానులు పేర్కొన్నారు. మరోవైపు, సీనియర్ నాయకుడైన సత్యనారాయణ ఓటమిని కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. పట్టున్న గ్రామంలో, అదీ స్వల్ప తేడాతో పరాజయం పాలవ్వడంపై పార్టీ నేతలు అంతర్మథనంలో పడ్డారు. ఓటమికి గల కారణాలపై విశ్లేషణలు మొదలుపెట్టారు. అనుభవం ఉన్న నాయకుడిపై యువతరం గెలవడం రాజకీయ సమీకరణాల్లో మార్పును సూచిస్తోందని చర్చించుకుంటున్నారు. ఈ ఫలితాన్ని స్థానిక రాజకీయ విశ్లేషకులు ఒక కీలక పరిణామంగా చూస్తున్నారు. కుటుంబ రాజకీయాల్లో వారసత్వం కంటే, ప్రజలు ఎవరికి ప్రాధాన్యత ఇస్తున్నారనేది ఇక్కడ స్పష్టమైందని వారు అభిప్రాయపడుతున్నారు. 14 ఓట్ల తేడా అంటే అభ్యర్థులు ఇద్దరినీ ప్రజలు సమానంగానే ఆదరించారని, అయితే చివరి నిమిషంలో యువతరం వైపు ఓటర్లు మొగ్గు చూపడం వల్ల రాధికకు విజయం దక్కిందని విశ్లేషిస్తున్నారు.

## కాకర్లపల్లిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

**మారేశ్వరరావుకు గ్రామ ప్రజలు నీరాజనాలు**



**సత్తుపల్లి, విశాలభారతి:** సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొదిలి మారేశ్వరరావు గ్రామంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుతున్నారు. ఈ ప్రచారంలో కాకర్లపల్లి గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పొదిలి మారేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామంలోని నిరుపేదలకు అందవలసిన ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సీపీఎం, జనసేన, సీపీఐ (ఎంఎల్ –ప్రజాపంథా) పార్టీల నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున ప్రచారంలో భాగస్వాములయ్యారు. గ్రామంలో ఎన్నికల వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది.

## బాతుల కాపరితో కలెక్టర్ ముచ్చట్లు



**కొత్తగూడెం, విశాలభారతి:** అశ్వరావుపేట మండలంలో పంచాయతీ ఎన్నికల పరిశీలనలో భాగంగా పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గమధ్యంలో పొలాల వద్ద బాతులను మేపుతున్న కాపరి వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా బాతుల పెంపకం విధానం, వాటికి అందిస్తున్న ఆహారం, సంరక్షణ పద్ధతులు, వ్యాధుల నివారణ, మార్కెట్ లో లభించే ధరలు, ఆదాయ సాధన అవకాశాలపై ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాతుల పెంపకం తక్కువ ఖర్చుతో నిర్వహించగల ఉపాధి కార్యక్రమమని, రైతులు, పశుపాలకులకు అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.

## కత్తుల రమ సోమిరెడ్డిలను గెలిపించండి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**దేవరుప్పుల, విశాలభారతి:** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా దేవరుప్పుల మండలం, సింగరాజు పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కత్తుల రమ సోమిరెడ్డి గెలుపు కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విస్తృత ప్రచారం నిర్వహించారు. మహిళలు టిఆర్ఎస్ కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. తదనంతరం ఓటర్లను కలిసి కత్తుల. రమ ను గెలిపించాలని ఓటును అభ్యర్థించిన మాజీ మంత్రి ఎర్రబెల్లిఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, కత్తుల రమ సోమిరెడ్డి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి మీ వెనక నేనున్నానని,నా వెనక రాజ్యసభ సభ్యులు, ఎంఎల్ సి లు ఉన్నారని, మీకు కావాల్సిన నిధులు నేను ఇప్పిస్తానని,దొంగ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,మంచి సేవాభావం ఉన్న వ్యక్తి కత్తుల రమ _ సోమిరెడ్డి లను కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండని, మీ ఊర్లో ఏ ఇబ్బందులు లేకుండా చేస్తాడని,నేను కూడా సపోర్ట్ చేస్తానని బిఆర్ఎస్ కార్యకర్తలకు,గ్రామస్తులకు భరోసానిచ్చిన ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విజయం.. మాందాపూర్ గ్రామ ప్రజలదే

**నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్.. అల్లరి మహేష్. ఉప సర్పంచ్**

**నిజామాబాద్, విశాలభారతి:** ఈ విజయం.. మాందాపూర్ గ్రామ ప్రజలకు మాందాపూర్దక్కుతుందని నూతనంగా ఎన్నికైన అల్లరి మహేష్. ఉప సర్పంచ్ శారద శారదఅన్నారు.తనపై నమ్మకం ఉంచి గ్రామ ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించినందున ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డిసహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆమె హామీ మాందాపూర్ ఇచ్చారు. మాందాపూర్. గ్రామ ప్రజలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రామపంచాయతీలకు కొత్త ఫర్నిచర్





- పార్టీలకు అతీతంగా గ్రామపంచాయతీలకు ఫర్నిచర్ హామీ
- కామారెడ్డి నియోజకవర్గంలో 'మన ఊరు–మన బడి' స్ఫూర్తి దాత సుభాష్ రెడ్డి ముందడుగు



**కామారెడ్డి, విశాలభారతి:**

పార్టీలకు అతీతంగా ప్రజా అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ 'మన ఊరు-మన బడి' స్ఫూర్తిదాత తిమ్మయ్య సుభాష్ రెడ్డి గ్రామాభివృద్ధి దిశగా కీలక హామీ ఇచ్చారు. కామారెడ్డి నియోజకవర్గంలో అత్యవసర అవసరం ఉందని తమను సంప్రదించిన గ్రామపంచాయతీలకు కొత్త ఫర్నిచర్ను అందిస్తామని ఆయన ప్రకటించారు. గ్రామపంచాయతీల పనితీరును మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సుభాష్ రెడ్డి తెలిపారు. చిన్న గ్రామపంచాయతీలకు సుమారు లక్ష రూపాయల విలువైన ఫర్నిచర్ను, ప్రధాన (మేజర్) గ్రామపంచాయతీలకు సుమారు రెండు లక్షల రూపాయల విలువైన ఫర్నిచర్ను అందజేస్తామని స్పష్టం చేశారు.

ఆదివారం కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన పలు గ్రామాల సర్పంచులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచులను అభినందించిన సుభాష్ రెడ్డి, గ్రామ స్థాయిలో ఉన్న అవసరాలను గుర్తించి ఈ సహాయ కార్యక్రమాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతుల లోపం ప్రజా సేవలపై ప్రభావం చూపుతోందని పేర్కొన్న సుభాష్ రెడ్డి, రాజకీయాలకు అతీతంగా ప్రజాహితమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. గ్రామపంచాయతీలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తే పాలన మరింత సమర్థవంతంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ హామీపై సర్పంచులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి స్వచ్ఛంద సహకారం గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

## యమపాషాల్లా రోడ్డుపై గుంతలు

- బైక్ పై నుండి కింద పడి మహిళకు తీవ్ర గాయాలు
- నరకయాతన పడుతున్న వాహనదారు
- చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు

**అశ్వాపురం, విశాలభారతి:**



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత వలన అనేకమంది ద్విచక్ర వాహనదారులు తరసుగా గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు వెడల్పు లో భాగంగా నిర్వహించే పనులు గత కొన్ని నెలలుగా నిలిచిపోవడంతో రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతల వలన రాత్రి సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాల లైట్ల క్రాంతికి గుంతలు కనపడకపోవడంతో ద్విచక్ర వాహనాలు ఆ గుంతలలో పడి ప్రమాదాలు గురవుతున్నారు. శనివారం రాత్రి కూడా ఓ ఇద్దరు భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై అశ్వాపురం వైపు నుండి కాలనీ గేటు వైపు వెళ్తుండగా సరిగ్గా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గుంతలో ద్విచక్ర వాహనం దిగడంతో ఒకసారిగా బైక్ పై ఉన్న మహిళ కిందపడి దవడ పగలడంతో తీవ్రమైన రక్తస్రావం అయింది. అయితే ఆ మహిళ కు గాయాలవడంతో అక్కడే సమీపంలోని టిఆర్ఎస్ కార్యాలయం వద్ద ఉన్న అశ్వాపురం మాజీ సర్పంచ్ చందూలాల్ తో పాటు కొందరు వెళ్లి కింద పడున్న ఆమెను రోడ్డు పక్కకు తీసుకువెళ్లి వైద్యం కోసం సమీపంలోని ఆర్ఎంపీ వైద్యుడు వద్దకు తీసుకెళ్లి ప్రథమ చికిత్సను చేయించారు.

**రోడ్డు పనులను మొదలుపెట్టాలంటున్న వాహనదారులు**

రోడ్డుపై ఏర్పడిన గుంతల వలన వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం పట్ల తీవ్రహాగ్రం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్కన దుమ్ముతో అవస్థలు పడుతుంటే మరో పక్కన రోడ్డుపై ఏర్పడిన గోతుల వలన నానా అవస్థలు పడుతున్నామని పలువురు ద్విచక్ర వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డు పనులను త్వరతి గతిన పూర్తి చేసి వాహనదారులను ప్రమాదాల బారి నుండి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ స్థాయిలో పాల్వంచ కీర్తిపతాక

**పాల్వంచ విశాలభారతి:**

29వ జీవీకే ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ లో 55 సంవత్సరాలు పైబడిన విభాగంలో పాల్వంచకు చెందిన సీనియర్ టెన్నిస్ క్రీడాకారుడు అన్నం వెంకటేశ్వర్లు హైదరాబాద్కు చెందిన మూర్తితో కలిసి డబుల్స్ విభాగంలో జాతీయ స్థాయి విజేతలుగా నిలిచి పాల్వంచకు గర్వకారణంగా మారారు.గత ఆరు నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో ఇప్పటికే ఐదుసార్లు విజేతలుగా నిలిచిన అన్నం వెంకటేశ్వర్లు – మూర్తి జంట, ఈ రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నరసింహ రెడ్డి, శ్రీకాంత్ జంటను మట్టికరిపించి మరోసారి తమ ప్రతిభను నిరూపించారు. ఈ విజయానికి గుర్తింపుగా టోర్నమెంట్ నిర్వాహకులు జీవీ కృష్ణా రెడ్డి చేతుల మీదుగా కప్పు మరియు ప్రైజ్ మనీ అందజేశారు. ప్రత్యేకంగా, టోర్నమెంట్ తొలి రోజున గుండెపోటుతో అకాల మరణం చెందిన క్రీడాకారుడు అంగిరేకుల శ్రీనివాసరావు స్మృతికి ఈ కప్పును అంకితం చేస్తున్నట్లు అన్నం వెంకటేశ్వర్లు ప్రకటించడం అందరి హృదయాలను కదిలించింది. పాల్వంచకు చెందిన ఒక సీనియర్ క్రీడాకారుడు జాతీయ స్థాయిలో ఈ స్థాయి విజయం సాధించడం ప్రాంతానికి గర్వకారణమే కాకుండా, యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది. వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, క్రమశిక్షణ, కృషి, అంకితభావం ఉంటే ఏ వేదికనైనా జయించవచ్చని అన్నం వెంకటేశ్వర్లు మరోసారి నిరూపించారు. ఈ విజయం పాల్వంచ క్రీడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, భవిష్యత్‌లో మరిన్ని జాతీయ విజయాలు సాధించాలని క్రీడాభిమానులు, స్థానికులు అభినందనలు తెలిపారు.



# ప్రజా సేవకుడిగా నా విజయం ఖాయం

**నందివనపర్తి సర్పంచ్ అభ్యర్థి తెలగమల్ల రవీందర్**




**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ప్రజా సేవకుడిగా నందివనపర్తి గ్రామానికి అందిస్తున్న సేవలే తన గెలుపునకు సహకరిస్తాయని, పార్టీలక తీతంగా జనం మద్దతు తెలుపుతున్నారని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రవీందర్ అన్నారు. ఆయనకు మద్దతు గా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకుర్మ మంగమ్మ హాజరై గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. రవీందర్ పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామ సేవకై సర్పంచ్ గా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాన్ని సర్పంచ్ గా పోటీలో ఉన్నందుకు గ్రామ ప్రజలు సర్పంచ్ గెలిపించేందుకు పూర్తి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. బ్యాట్ గుర్తుకే ఓటు వేసి సర్పంచ్ గెలిపిస్తే గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. శనివారం నందివనపర్తి ఇంటింటి ప్రచారంలో భాగంగా కొత్త కురుమ మంగమ్మ ప్రచారం చేశారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న ఉప్పు బాలమణి వెంకటేష్

**ఉంగారం గుర్తును స్వాగతిస్తున్న బలిజ గూడ ప్రజలు**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్:** బలిజ గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఉప్పు బాలమణి వెంకటేష్ గెలుపే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు విస్తృతంగా మద్దతు తెలుపుతున్నారని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై ఉన్న విశ్వాసమే ఇందుకు నిదర్శనమని గ్రామస్తులు పేర్కొంటున్నారు.గ్రామాభివృద్ధి కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినే గెలిపించుకోవాలని బలిజ గూడ ప్రజలు భావిస్తూ, పార్టీ ఎన్నికల గుర్తు ఉంగరం అనుకూలంగా నిలుస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఉప్పు బాలమణి వెంకటేష్ మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే గతానికి భిన్నంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.అలాగే ప్రజలు మోసపూరిత ప్రలోభాలకు లోనుకాకుండా సరైన అభ్యర్థిని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. "ఒక్క అవకాశం ఇవ్వండి... గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా మీ వెంట ఉంటూ ప్రజాసేవకు అంకితమవుతాను" అని ఆయన ప్రజలను కోరారు. ఉంగారం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉప్పు బాలమణి వెంకటేష్‌కు మద్దతు ప్రకటించారు.

# బాలంపేట సర్పంచ్ అభ్యర్థికి సన్మానం

**(ఆర్టిఐ) ఎస్ హెచ్ వి ఎస్ అధ్యక్షుడు టి.భీంశప్ప**



**కొడంగల్,విశాలభారతి:** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం బాలంపేట సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన ప్రమోద్ రావు ని సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత ఎన్నో సంవత్సరాల నుంచి జరుగుతున్నటువంటి ఎన్నికల కంటే ఈసారి జరిగిన ఎన్నికలు ఒక చర్చనీయాంశ మైనటువంటి ఎన్నికలు అని అన్నారు ఎస్ హెచ్ వి ఎస్ (ర్ టి ఐ)అధ్యక్షుడు. మండలంలోని అతి తక్కువ ఖర్చులు పెట్టి ఎన్నికలలో విజయం సాధించడం అంటే ఇది మొదటిసారి అని పలువురు చర్చించుకుంటున్నారు అన్నారు. ఏ గ్రామంలో అయినా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో లక్షలకు లక్షలు ఖర్చు పెట్టి విజయం కూడా సాధించలేని అభ్యర్థులు ఎంతోమంది ఉన్నారు కానీ వీటన్నిటికీ వ్యతిరేకంగా బాలంపేట గ్రామంలో అతి తక్కువ ఖర్చులతో ఎన్నికలు జరిగాయి అని అన్నారు. ఇలాంటి ఎన్నికల వల్ల ప్రజలలో మార్పు మొదలైతుందని అన్నారు. డబ్బుకు,మద్యానికి బానిసలు కాకుండా నిజాయితీగా ఓటు వేసి గెలిపించారని అనుకుంటున్నారు. రాబోయే ఎన్నికలు కూడా ఇలాగే ఖర్చులు లేకుండా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ అధ్యక్షుడు టీ భీంశప్ప కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు ఎం రాజు శ్రీ నర్సింలు జి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అనాజ్‌పూర్ అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థికే ఓటు

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**




**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** అనాజ్‌పూర్ గ్రామం సమగ్ర అభివృద్ధి మరింత వేగంగా జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి యేర్పుల సుశీల దానయ్యను ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు.అనాజ్‌పూర్ సర్పంచ్ అభ్యర్థి సుశీల దానయ్య గెలుపు కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయత్రి నగర్ కాలనీ నుంచి అనాజ్‌పూర్ గ్రామ పంచాయతీ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వేలాది మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో మహిళా సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు. ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం సరైన నాయకత్వం అవసరమని, అందుకు సుశీల దానయ్యే సరైన ఎంపిక అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,బాటసింగారం రైతు సహకార సంఘం అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి భారతీయుడు రాజ్యాంగం చదవాలి

- **బోడుప్పల్లో 356వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాల**
- **అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య**

**మేడిపల్లి, విశాలభారతి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 356వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ భగవద్గీత, బైబిల్ ,కురాన్ మత గ్రంథాలతో పాటు ప్రతి భారతీయుడు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రాజ్యాంగాన్ని చదవాలి, అప్పుడే రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతలు తెలుస్తాయని, భారత దేశంలో ప్రతి పౌరుడు రాజ్యాంగానికి లోబడి మాత్రమే పనిచేయాలి, అప్పుడే భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య దేశంగా విరజిల్లుతుంది అని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య, సాయి బండారి, ఏసు రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



# సిడ్నీ బీచ్‌లో ఉగ్రదాడి



- **ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో విషాదకర ఘటన**
- **ఇద్దరు సాయుధ దుండగులు బీభత్సం సృష్టించారు**
- **బీచ్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు**
- **వందల మంది పర్యాటకులు పరుగులు తీశారు**
- **దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది మృతిచెందారు**
- **29 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు**
- **ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు**

**విశాలభారతి, ఇంటర్నేషనల్:**

ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఇద్దరు సాయుధ దుండగులు బీభత్సం సృష్టించారు. బాండీ బీచ్‌లో పర్యాటకులు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. ఈ క్రమంలో దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది మృతిచెందారు. 29 మంది గాయపడ్డారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6.30 గంటల సమయంలో కాల్పులు కలకలం రేపాయి. కాల్పులు మొదలైన వెంటనే అక్కడున్నవారు నేలపై పడిపోవడం, దాక్కోవడం, కొందరు సముద్రం వైపు పరుగులు తీయడం వంటి దృశ్యాలు చోటుచేసుకున్నాయి. గాయపడినవారిలో పర్యాటకులతో పాటు స్థానికులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో చిన్నారి సహా ఓ పోలీసు అధికారి ఉన్నట్లు ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది. గాయపడిన 29 మందిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఇద్దరు పోలీసు అధికారులు ఉన్నారని వారి పరిస్థితి విషమంగా ఉందని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. నల్లటి దుస్తులు ధరించిన ఇద్దరు దుండగులు సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

కాల్పులు జరుపుతున్న దుండగుడిని ఓ పర్యాటకుడు అడ్డగించి అతడి చేతులో ఉన్న తుపాకీ లాక్కొని కాల్చేందుకు ప్రయత్నించాడు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కాల్పుల సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నించగా వారు కాల్పులు జరిపారు. ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు కాల్పులు జరపగా ఒక దుండగుడు హతమయ్యాడు. మరొకడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన దుండగుడికి చెందిన కారులో ఐఈడీను గుర్తించిన పోలీసులు వెంటనే బాంబ్ డిస్పోజల్ యూనిట్‌కు సమాచారమిచ్చారు. ఇది ఉగ్రదాడి అని న్యూసౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. మృతిచెందిన దుండగడి కారులో ఐఈడీను గుర్తించామని చెప్పారు. కౌంటర్ టెర్రరిజంకు చెందిన బృందం దర్యాప్తు చేపడుతుందని వెల్లడించారు. సిడ్నీలోని యూదులను లక్ష్యంగా చేసుకొని దుండగులు కాల్పులకు పాల్పడినట్లు అనుమానిస్తున్నామని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. కాల్పులు జరిగిన సమయంలో బాండీ బీచ్‌లో దాదాపు వెయ్యి మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

బాండీ బీచ్‌లో జరిగిన కాల్పుల ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన, హింస, ద్వేషానికి ఆస్ట్రేలియాలో చోటులేదని అన్నారు. పోలీసులు, అత్యవసర ప్రతిస్పందన దళాలు సహాయక చర్యలు చేపడతున్నాయని చెప్పారు. ప్రజలు పోలీసుల సూచనలను పాటించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన బాండి బీచ్‌లో ఈ తరహా ఘటన జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. పర్యాటకులు భయాందోళనకు గురవుతుండగా,

మరోవైపు ఆస్ట్రేలియాలోని బీచ్‌లో దుండగులు కాల్పులకు దిగి 11 మందిని పొట్టనపెట్టుకున్న ఘటనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. కాల్పుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని సంతాపం ప్రకటించారు. యూదుల పండగరోజు కాల్పులు జరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని, ఉగ్ర దాడులు ఎక్కడ జరిగినా భారత్ ఖండిస్తుందని అన్నారు.

# మద్యంపై ఉక్కు పాదం మోపాలి

- **యువతరాన్ని పక్కదారి పట్టించేది మద్యమే**
- **మద్యం మత్తులోనే అనేక దాడులకు కారణం**
- **నూతన సర్పంచ్ మద్యం పై చర్యలు తీసుకోవాలి**
- **సిండికేట్ పై బగ్గుమన్న ఆదివాసి నేత కంగాల రమణకుమారి**



**భద్రాచలం, విశాలభారతి:**

భద్రాచలం పట్టణంలో మద్యం దుకాణాల వలన ఈ ప్రాంతం మొత్తం అలజడ్లకు అరాచకాలకు నిలయాలుగా మారుతున్నాయని మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణ కుమారి ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆమె ప్రకటన లో మాట్లాడుతూ భద్రాచలంలో సంపూర్ణ మద్యపానం నిషేధం జరగాలని లేదంటే ఈ ప్రాంతం నష్టపోతుందని ఆమె అన్నారు బడా వ్యాపారస్తులు డబ్బుల కోసం విచ్చలవిడిగా పద్యాన్ని ఏరులై పారిస్తున్నారని ఈ విధానం సరైనది కాదని చట్ట విరుద్ధమని ఆమె పేర్కొన్నారు సిండికేట్గా ఏర్పడి చట్టానికి విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరగటం పట్ల ఆమె తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తపరిచారు అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించి దోపిడిదారులకు వత్తాసు పలుకుతున్నారని ఆమె మండిపడ్డారు లైసెన్సు గిరిజన పేర్లు మీద పొంది గిరిజనేతర బడా వ్యాపారవేత్తలు మద్యం వ్యాపారం విచ్చలవిడిగా అమ్ముతున్నారని దీనివలన అధిక శాతం ఆదివాసీ యువకులకు భారీ నష్టం వాటిల్లుతోందని వారి భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఆమె అన్నారు భద్రాచలంలో ఇదివరికి ఎన్నడు లేని విధంగా మద్యం జోరు సాగుతా ఉందని అనేవాడు లేకపోవడం వలన వారి ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు చేపడుతున్నారని ఆమె ఉద్ఘాటించారు ఏజెన్సీ చట్టాలను ఉల్లంగించి ఇంత పెద్ద ఎత్తున మద్యం అమ్మకాలు చేపడతా ఉంటే అధికారులు ఉన్నారా లేరా అనేది ప్రశ్నార్థకంగా ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ బలపరిచిన నూతన సర్పంచ్ ఈ విషయంపై చర్యలు చేపట్టాలని భద్రాచలంలో ఆదివాసి చట్టాలను కాపాడాలని మద్యం అమ్మకాలను సంపూర్ణంగా నిషేధించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆమె అన్నారు.

# ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించిన పద్మశాలి సంఘం



**మణుగూరు, విశాలభారతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన పద్మశాలి వార్డు మేంబర్లను శనివారం మణుగూరు పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు మెంబర్లుగా గెలిచిన పద్మశాలి కుల బంధువులైన సమితి సింగారం ఏడవ వార్డు మెంబర్ ఎనగాల మంగతాయి, కూనవరం గ్రామ పంచాయతీ మూడో వార్డు మేంబర్ మిడి దొడ్ల లోకేష్,లను అలాగే సమితి సింగారం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ కల బోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ మణుగూరు మండలంలో పద్మశాలి కుల బాంధవులు వార్డు మెంబర్లుగా ఇద్దరూ గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు, అలాగే ముున్ముందు ప్రజాసేవలో ప్రజలకు మంచి పాలన అందించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వర పు రమేష్ ,రుద్ర నాగరాజు, కార్యదర్శులు కుర్రి నరసింహారావు, తాటి సత్యనారాయణ ,సిరిపురం కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తుమ్మ లక్ష్మీనారాయణ, కొరివి బసవయ్య ,ఉపాధ్యక్షులు గుండ్ల వెంకటేశ్వర్లు వెనగాల వెంకన్న, ఆమంచి సత్యనారాయణ, వెనగాల ఇస్త్రారి, దాసరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మందలపల్లి పంచాయతీ కాంగ్రెస్ కైవసం

**అశ్వరావుపేట, విశాలభారతి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుజ్జుల శ్రీనివాస్ 32 ఓట్ల స్వల్ప మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిపై విజయం సాధించారు. గ్రామంలో మొత్తం 3,320 ఓట్లు ఓట్లు ఉండగా, నోటాకు 7 ఓట్లు నమోదయ్యాయి. అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి 1,182 ఓట్లు రాగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ అభ్యర్థికి 1,150 ఓట్లు వచ్చాయి. కేవలం 32 ఓట్ల తేడాతో ఫలితం వెలువడడంతో గ్రామంలో ఎన్నికల ఫలితంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గుజ్జుల శ్రీనివాస్ విజయం సాధించడం పై దమ్మపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్, సాయిల నర్సి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ విజయం దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. మందలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి లభించిన ఈ విజయం స్థానిక రాజకీయాల్లో కీలకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణం



**కేశంపేట,విశాలభారతి:** కేశంపేట మండలం వేములనర్వలోని నంబాయగుట్టపై వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు.ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణ వేడుకకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ఆవరణలోని కల్యాణ మండపాన్ని నిర్వాహకులు శోభాయమానంగా అలంకరించారు. మేళతాళాలు, పురోహితుల వేదమంత్రాల నడుమ సర్పంచ్ కావలి సువర్ణచిన్ననరసింహులు, మాజీ సర్పంచ్ మంజులమల్లేష్ దంపతులు కల్యాణోత్సవం వైభవంగా జరిపించారు. కళ్యాణం మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు సర్పంచ్ కావలి సువర్ణచిన్ననరసింహులు, ఉప సర్పంచ్ కాట్రావత్ రమేష్ నాయకులు అన్న ప్రసాద వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిర్ర శ్రీను, మనోహర్ గౌడ్, ఆనంద్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గండిచెరువు గ్రామంలో మాల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి ఎన్నికల ప్రచారం



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ముద్దుబిడ్డగా పేరుగాంచిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి గండిచెరువు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్, పెద్ద అంబర్‌పేట్ మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి , ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, ఎఫ్‌సీసీ డైరెక్టర్ గంటా శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్యాల రాజు , పవన్,అదే విధంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జున , మునిసిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలడుగు నితిన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజ

**కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే**



**కాప్రా, విశాలభారతి:** చర్లపల్లి అయ్యప్ప సేవా సమితి రామాలయం ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయము చర్లపల్లి జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ అయ్యప్ప స్వామి భక్తులు స్వాములు కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

- **మృతుడు శామ్ వంటలు చేసుకునే వ్యక్తిగా గుర్తించిన పోలీసులు**
- **అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని హాస్పిటల్ కి తరలించకుండా ఇక్కడికి ఎందుకు ?**

**కీసర,విశాల భారతి :** కీసర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఎక్కడైనా చంపి ఇక్కడ తెచ్చి పడేశార అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు.చనిపోయిన వ్యక్తి శామ్ గా గుర్తించిన పోలీసులు శామ్ గత కొంత కాలంగా ఫంక్షన్స్ లో వంటలు చేస్తూ జీవనం సాగించేవాడు అతనికి ఇంకా పెళ్ళి కాలేదు. మృతుడు శామ్ శామీర్ పేట్ మండలం జగన్ గుడిలో ఉంటున్న విజయ లక్ష్మీ వద్ద వంటలు చేసేవాడు శామ్ ది కూడా శామీర్ పేట్ మండలం అలీయాబాద్.శనివారం రాత్రి వంట చేయడానికి ఎల్ బి నగర్ కి వెళ్లిన విజయ లక్ష్మీ తోపాటు శామ్ మరో నలుగురు పని వాళ్ళు.ఆదివారం ఉదయం జరిగే ఫంక్షన్ కి వంట చేద్దాం అని విజయ లక్ష్మి ఉదయం లేచి శామ్ నీ లేపింది.అప్పటికే అపస్మారక స్థితిలోకి వెళ్లిన శామ్ నీ చూసి భయపడ్డ విజయ లక్ష్మీ ఆమె బంధువుల కారులో ఎల్ బి నగర్ నుండి కీసర ఓటర్ మీదుగా వచ్చి కీసర ఔటర్ సమీపంలో విజయ లక్ష్మీ కిందికి దించి శామ్ మృతదేహాన్ని కింద పడేసి వెళ్ళిపోయిన కారు డ్రైవర్. అసలు కారు డ్రైవర్ ఎవరు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని హాస్పిటల్ కి తరలించకుండా కారులో ఎక్కడికి తీసుకెళ్దాం అనుకున్నారు ఛాతీపై ఏమైన గాయాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు.మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించిన పోలీసులు.మృతదేహాన్ని పోస్టు మార్టంకి తరలించే సమయంలో ఎవరు లేకపోవడంతో ఎస్ ఐ నాగరాజు కానిస్టేబుల్ రఫిక్ కలసి మృతదేహాన్ని అంబులెన్స్ లోకి ఎక్కించి మానవత్వం చాటుకున్నారు.

